# MALD. GOVT DEGREE & PG COLLEGE, GADWAL

## JOGULAMBA GADWAL DIST

# మన ఊరు-మన చరిత్ర

## STUDENT STUDY PROJECT
## 2022-23

SUBMITTED TO

## TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

ON

MY VILLAGE: Kondapeta

MANDAL: Itikyala

DISTRICT: Jogulamba Gadwal

SUBMITTED BY

NAME OF THE STUDENT: J. padma

HALL-TICKET NO: 20033024467005

PROGRAM:

(SUPERVISOR)

(COLLEGE COORDINATOR)

(DIST COORDINATOR)

(PRINCIPAL)

PRINCIPAL
...ience College
GADWAL - 509 125

# మన ఊరు – మన చరిత్ర

గ్రామం : కొండపేట

విద్యార్థి పేరు: J. padma

Degree 3rd year BSC [MSCS].

M.A.L.D. Govt. Arts & science college.

Scanned with OKEN Scanner

① భౌగోళిక సహజ స్వరూపం:

(i) జలవనరులు:

కొండపేట గ్రామానికి ప్రక్కనే కృష్ణానది ఉంది. ఈ నది ద్వారా ఈ గ్రామానికి నీరు చేరుతుంది. ఈ గ్రామంలోని పంటలన్నీ ఈ నదీ ద్వారానే పండుతాయి. అలాగే ఈ గ్రామంలో బోరుబావులు, కుంట ఒకటి ఉన్నది. వీటి ద్వారా కూడా ఈ గ్రామంలో పంటలు పండుతాయి. ఈ గ్రామానికి నీటి అవసరం ఉంది. నీటికి ఎలాంటి కొరత లేదు.

(ii) వనరులు:

ఈ ఊరిలో వ్యవసాయ యోగ్యమైన భూమి, ఉంది. చాలా రకాలైన పంటలు మా గ్రామంలో పండిస్తారు. నివాస ప్రాంతం కూడా చాలా బాగుంది. మా ఊరి ప్రక్కన కృష్ణా నది మధ్యలో ఒక కొండ ఉంది. ఆ కొండను కోట అని అంటారు. పూర్వం రాజులు ఆ కోటను నిర్మించారు. దానికి చాలా చారిత్రకత ఉంది. ఇప్పటికీ ఆ కోట అలాగే ఉంది. అందులో ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది.

Scanned with OKEN Scanner

② చారిత్రక అంశాలు:

(i) కొండపేట గ్రామం 450 సంవత్సరాల క్రితం ఏర్పడింది. అప్పటి నుండి కూడా ఈ ఊరి పేరు కొండపేట అనే ఉంది.

(ii) కొండపేట గ్రామానికి ఈ పేరు రావడానికి కారణం ప్రకటన ఉన్న కృష్ణానదిలో ఉన్న కొండ. దీని ద్వారాని కొండ పేరు అనే ఈ గ్రామానికి నామకరణం వచ్చింది.

(iii) ఈ గ్రామంలో చాలా రకాల ఆలయాలు ఉన్నాయి.

(i) ఈరదమ్మ గుడి
(ii) సవరమ్మ గుడి
(iii) సుంకులమ్మ గుడి
(iv) నరసింహ స్వామి గుడి
(v) నాగమణి స్వామి.

(i) ఈరదమ్మ గుడి:

ఈరదమ్మ దేవతను కొండపేట గ్రామంలో ప్రతిష్ఠించారు. ఈ దేవత పండగను 5 సంవత్సరాలకు ఒకసారి చేస్తారు. ఈ గ్రామాన్ని, గ్రామ ప్రజలను చల్లగా చూస్తుందని ఈ. ఊరి ప్రజల నమ్మకం.

Scanned with OKEN Scanner

(ii) సవరమ్మ గుడి:

సవరమ్మ దేవతను కొండపేట గ్రామంలో, ఈ ఊరి ప్రజలు ప్రతిష్ఠించారు. ఈ దేవత పండగను కూడా 5 సంవత్సరాలకు ఒక-సారి చేస్తారు. ఈ దేవత ఈ ఊరి ప్రజలను చల్లగా చూస్తుందని నమ్మకం. ప్రతి పండగకు ఈ దేవతకు నైవేద్యం పెడతారు. ఇది కొండపేట గ్రామం యొక్క ఆచారం మరియు సంప్రదాయం.

(iii) సుంకులమ్మ గుడి:

ఈ గ్రామ ప్రజలు సుంకులమ్మ దేవత విగ్రహాన్ని ఈ ఊరిలో ప్రతిష్ఠించుకున్నారు. ప్రతి సంవత్సరం ఏరువాక పౌర్ణమి రోజున బోనం కుండ, టెంకాయ, వేపాకులతో పాటు భక్తుల నైవేద్యం పెడతారు. కాని అలాగే ఎద్దుల బండ్లపై అమ్మవారి దగ్గరకు వెళ్తారు. అలాగే ఎద్దుల బండ్ల పందాలు కూడా పెడతారు. ఇదంతా ఈ కొండపేట గ్రామం యొక్క ఆచారం మరియు సంప్రదాయం. ఇదంతా గ్రామ నడవడిక అని మా ఊరి ప్రజలు తెలియజేసారు.

Scanned with OKEN Scanner

(iv) నరసింహా స్వామి గుడి:

కొండపేట గ్రామంలో నరసింహా స్వామి గుడి ఎన్నో సంవత్సరాలుగా ఉంది. ఆ ఈ గుడిలో ఎప్పుడు నుండి శని, సోమ వారాల రాత్రులు భజన చేసే వాళ్ళు. ఆ గుడి ఉండగానే, కాలాను-సారంగా కొత్తగా మరో నరసింహస్వామి గుడి కట్టారు. ఈ గుడిలో కూడా గాని, సోమవారాల రాత్రుల పూట భజన చేస్తారు. అలాగే చిన్న పిల్లలు కోలాటం వేస్తారు. అలాగే పెద్ద వాళ్ళు బతుకమ్మ ఆడుతారు. ఇదంతా కొండపేట గ్రామం యొక్క నరసింహా స్వామి యొక్క భక్తి.

(vi) కొండ పేట గ్రామ ప్రజల జీవన విధానం:

కొండపేట గ్రామ ప్రజలు చాలా సామాన్య-మైన జీవన శైలిని కలిగి ఉన్నారు. ఈ గ్రామంలోని ప్రజలంతా కూడా వ్యవసాయంపై ఆధారపడ బ్రతుకుతున్నారు. అలాగే కొంత మంది ప్రజలు వ్యవసాయం చేస్తూనే, ప్రక్కనే ఉన్న కృష్ణా నదిలో చేపలు పడుతూ, బ్రతుకుతున్నారు. ఇదంతా ఎప్పుడు నుండో కొనసాగుతుంది. ఈ గ్రామం యొక్క జీవన విధానం ఈ విధంగా ఉంది.

Scanned with OKEN Scanner

(VII) సామాజిక వర్గాల. సమాజీవనం :

కొండపేట గ్రామంలో వారంతా కుల, మత భేదాలు అనేవి లేవు. ఈ ఊరిలోని ప్రజలంతా వావి వరుసలతో, ఆత్మీయ బంధంతో ఉంటారు. అందరూ సమానులే అన్న భావంతో జీవిస్తారు. ఈ విధమైన సామాజిక వర్గాల సమాజీవనం అనేది ఈ గ్రామంలో ఉంది.

(3) <u>ఆర్థిక</u> <u>అంశాలు</u>:

(i) <u>కొండపేట</u> <u>గ్రామంలో</u> <u>పండించే</u> <u>పంటలు</u>:

కొండపేట గ్రామంలో చాలా రకాలైన పంటలు పండిస్తున్నారు. అవి

(1) వరి పంట.
(2) పత్తి
(3) మిరప
(4) బెండకాయ
(5) వంకాయ
(6) చిక్కుడు కాయ
(7) శనగ
(8) వేరు శనగ
(9) పెబ్బెర్లు (అలసందలు)
(10) మినుములు

ఈ పైన పంటలన్నీ మా గ్రామంలో పండిస్తారు.

(ii) కొండపేట గ్రామంలో చాకలి వాళ్ళు బట్టలు ఉతికేవారు. వడ్లవాళ్ళు, వడ్రంగి పని చేసేవారు. కానీ ఇప్పుడు అన్నీ కనుమరుగవుతున్నాయి. కాలానుసారం ఎన్నో మార్పులు వస్తున్నాయి.

(iii) కొండపేట గ్రామంలో విద్యుత్ లేని వ్యవసాయం ఇలా చేసేవారు:

కొండపేట గ్రామంలో విద్యుత్ లేని వ్యవసాయం చేసేవారు. అదెలా సాధ్యం అంటే బావుల ద్వారా మోట కొట్టే వాళ్ళు. కొండోంబావి, ఊరుమధ్య బావి అని ఇలా అనేక రకాల బావులు ఉన్నాయి. వీటి ద్వారా ఎద్దులతో మోట కొట్టి పంటలు పండించే వాళ్ళు. అలాగే వర్షాకాలంలో పంటలు పండించి, వర్షనీటిపై ఆధారపడేవారు. ఈ విధంగా కొండపేట గ్రామంలో విద్యుత్ లేని వ్యవసాయం చేసేవారు. తరువాత కాలంలో కాలానుసారంగా ఎన్నో మార్పులు వచ్చాయి. విద్యుత్ రావడంతో విద్యుత్ మోటారు వచ్చింది. దాని ద్వారా ప్రస్తుత కాలంలో పంటలు పండిస్తున్నారు. ఈ విధంగా కొండపేట గ్రామంలో వ్యవసాయం నడుస్తుంది.

Scanned with OKEN Scanner

(iv) పాడి పంటలు, గొర్రెలు, బర్రెల పెంపకం:

కొండపేట గ్రామంలో పాడి పంటలు చాలా పుష్కలంగా ఉన్నాయి. మా కొండపేట గ్రామానికి ప్రక్కనే ఉన్న కృష్ణానది దయ వలన మా గ్రామ పంటలన్నీ పుష్కలంగా ఉన్నాయి. అలాగే పశువుల పెంపకం కూడా చాలా బాగుంది. పశువులన్నింటినీ కృష్ణానది గట్టు పై బర్లకు, మేతకు మా ఊరి ప్రజలు పశువులను మేపుకు వదులుతారు. ఈ విధమైన పాడి పంటలు అనేవి మా కొండపేట గ్రామంలో ఉన్నాయి, సంరక్షింపబడుతున్నాయి.

(v) కొండపేట గ్రామంలోని పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు:

కొండపేట గ్రామంలో కేవలం ప్రాథమిక పాఠశాల ఒకటే ఉంది. అందులో ఒకప్పుడు ఎలాంటి విద్యుత్ సౌకర్యం ఉండేది కాదు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం ఉంది. ఈ గ్రామంలో ఉన్న ఈ చిన్న పాఠశాల ఎంతో చక్కగా ఉంటుంది.

Scanned with OKEN Scanner

(vi) కొండపేట గ్రామానికి గల వీధి దీపాలు:
కొండపేట గ్రామంలో ప్రతి వీధిలో వీధి దీపాలు ఉన్నాయి. ఈ వీధి దీపాలు, మా క్రిష్ణ నది పుష్కరాలు జరిగినప్పటి- నుండి అందుబాటులోకి వచ్చాయి.

(vii) మా కొండపేట గ్రామంలో ఒక మునగ తోట ఉంది. ఇక్కడ పంట పొలాల్లో తోటలు ఎక్కువగా లేవు.

(viii) కొండపేట గ్రామ ప్రత్యేక పండుగలు:
కొండపేట గ్రామంలో 5 సంవత్సరాలకు ఒకసారి పెద్దమ్మ జాతర జరుపుతారు. ప్రతి సంక్రాంతి తర్వాత సింగోటం జాతరకు వెళతారు. ప్రతి ఆరునెల- లకు ఒకసారి మైసమ్మ పండగ కోడితో చేస్తారు. అలాగే ప్రతి సంవత్సరం గొకరమయి అనే పండుగ గొర్రెను బలిచ్చి చేస్తారు. ఇలాంటి ఎన్నో ప్రత్యేకమైనటువంటి పండుగలు మా కొండపేట గ్రామంలో జరుపు- తారు.

Scanned with OKEN Scanner

(3) గ్రామంలో గ్రామ చరిత్ర తెలిసిన వయో-
వృద్ధులు:
గ్రామంలో గ్రామ చరిత్ర తెలిసిన వయో-
వృద్ధులు చాలా తక్కువ మంది
ఉన్నారు. కొండపేట గ్రామంలో వృద్ధుల
సంఖ్య చాలా తక్కువగా ఉంది.

(4) సామాజిక అంశాలు:

i) గ్రామంలో కుల, మతాల మధ్య ఉండే
అనుబంధాలు:
కొండపేట గ్రామ ప్రజలు వేరు వేరు కులాలు
మరియు మతాల వాళ్ళు అయినప్పటికీ
కూడా రకరకాల బంధాలతో పిలుచు-
కుంటారు. కుల మత అని భేదాభావాలు
లు లేకుండా కొండపేట గ్రామంలోని
ప్రజలు మసలుకుంటారు అనుబంధాలను
ఎంతో పెంచుకుంటారు. ఇది ఈ గ్రామం-
లోని ప్రజల యొక్క గొప్పతనం అని నేను
నా ఊరి గురించి గర్వంగా చెప్పుకోగలను.
ఎలాంటి సమస్యలు వచ్చినప్పటికీ అందరూ
కలిసిమెలిసి ఎంతో చక్కగా పరిష్కరిం-
చుకుంటారు. కలిసిమెలిసి మెలుగుతారు
మా ఊరి ప్రజలు.

Scanned with OKEN Scanner

5) సాంస్కృతిక అంశాలు:

కొండపేట గ్రామంలో చదువున్న వారి సంఖ్య తక్కువగా ఉంది. కాలాను సారంగా పెరుగుతూ వస్తుంది. చదువుకున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతుంది. ఉద్యోగం చేసే వారు ఒకరూ కూడా లేరు.

6) తెలంగాణ ఉద్యమం:- పునర్నిర్మాణం:

(i) కొండపేట గ్రామం పై రాష్ట్ర. ఉద్యమ ప్రభావం:

తెలంగాణ రాష్ట్ర ప్రభావం కొండపేట గ్రామంపై ఎలాంటి ప్రభావం చూపలేదు. కానీ విద్యార్థులకు మాత్రం ఒక నెల చదువు లేకుండా, సెలవులు ఇవ్వబడింది.

7) ఈ సమాచారం కోసం నేను సంప్రదించిన వ్యక్తులు:

ఈ సమాచారం కోసం నేను మా తల్లిదండ్రులను అడిగాను, అలాగే వార్డు వృద్ధులను అడిగాను. అలాగే గ్రామ సర్పంచ్‌ను అడిగాను.

ఇదే మా ఊరి చరిత్ర.

Scanned with OKEN Scanner